క్లుప్తంగా...

మేడ్చల్ ట్రాఫిక్ సీఐగా హనుమాన్‌గౌడ్



మేడ్చల్‌రూరల్: మేడ్చల్ నూతన ట్రాఫిక్ సీఐగా హనుమాన్‌గౌడ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ట్రాఫిక్ సీఐగా విధులు నిర్వహించిన నర్సింహారెడ్డి మేడ్చల్ సివిల్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో దుండిగల్ డీఐగా విధులు నిర్వహిస్తున్న హనుమాన్‌గౌడ్ ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆయన మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఎస్‌ఐలు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

అంబేడ్కర్ సేవలు ఎనలేనివి



మాట్లాడుతున్న అరుణ్ కుమార్

ఘట్‌కేసర్: ప్రభుద్ధ భారత్ ఇంటర్నేషనల్ మేడ్చల్ నియోజకవర్గ బాధ్యుడు అరుణ్‌కుమార్ అధ్యక్షతన ఆదివారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల ఉన్నతి, కుల నిర్మూలన కోసం అంబేడ్కర్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో షానూర్, అన్వర్, మేకల దాస్, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, అనూస్, వెంకటేశ్వర్‌రావు, జీవన్, రవి, విష్ణు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న గిర్మాపూర్ నాయకులు

మేడ్చల్: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి గిర్మాపూర్ గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు ఆదివారం మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. మంత్రి నివాసంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటేశ్, నర్సింగ్ తో పాటు పలువురు యువకులకు మంత్రి మల్లారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కీసర: నాగారం మున్సిపాలిటీలో పద్మశాలి సంక్షేమ సంఘం స్వచ్ఛందంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తెల్లా డయాగ్నోస్టిక్‌కు చెందిన వైద్యులు ఉచితంగా వివిధ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, నాగారం పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు రేమష్, మధుసూదన్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్, సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

అల్వాల్: ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ అన్నారు.'కాంగ్రెస్ హస్తం-ప్రజల నేస్తం' పేరుతో ఆదివారం వెంకటాపురం డివిజన్ పరిధిలోని వెస్ట్ వెంకటాపురంలోని దినకర్‌నగర్ కాలనీలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీల్లో రోడ్లు, మురుగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ట్రాన్స్‌ఫారం సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, మంచినీళ్లు సమయానికి రావడం లేదని కాలనీ వాసులు నందికంటి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు జోక్యం చేసుకుని సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో 135 డివిజన్ అధ్యక్షులు ఎస్. శ్రీనివాసులు, నాయకులు చంద్రశేఖర్, సీఎల్. యాదగిరి, ఎస్. అశోక్‌రెడ్డి, జి. కృష్ణగౌడ్, ప్రభాకర్, వై. శివకుమార్, టిఎస్. సంజయ్‌కుమార్, మీసన్‌మేరి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల జాతర



అత్వెల్లిలో బోనం తీసుకెళుతున్న మహిళ

హాజరైన మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్‌రూరల్: మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీల పరిధిలో ఆదివారం బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. బోనాల సందర్భంగా ఆలయాలను అందంగా ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. యువకులు, నాయకులు ఫలహారం బండ్ల ఊరేగింపు నిర్వహించారు.

మంత్రి మల్లారెడ్డి ప్రత్యేక పూజలు...

మేడ్చల్,గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీల్లో నిర్వహించిన బోనాల వేడుకల్లో మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. మేడ్చల్‌లోని ఏడుగుల ఆలయంలో స్థానిక నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్లు మద్దుల లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, దీపిక నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, వైస్ చైర్మన్లు ప్రభాకర్, రమేష్, కౌన్సిలర్లు, మల్లిఖార్జున్ ముదిరాజ్, జైపాల్‌రెడ్డి, కౌడె మహేశ్, మున్సిపల్ అధ్యక్షులు శేఖర్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.



మేడ్చల్‌లో బోనాల వేడుకల్లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

కీసర మండలంలో..

కీసర: నాగారం మున్సిపాలిటీతో పాటు కీసర దాయర, రాంపల్లి దాయరలో ఆదివారం బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంపల్లి ఆర్‌ఎల్ నగర్‌లోని మహంకాళి అమ్మవారిని చైర్మన్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ నగేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



గుండ్లపోచంపల్లిలో ..



బోనాల వేడుకల్లో పాల్గొన్న నాయకులు



అత్వెల్లిలో బోనాల సందడి



మహంకాళి ఆలయంలో పూజలు చేస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

23న బోనాల ఉత్సవాలు



మాట్లాడుతున్న చైర్ పర్సన్ పావని

ఘట్‌కేసర్: బోనాల జాతర ఉత్సవాలు ఈ నెల 23న నిర్వహించాలని గ్రామపెద్దలు నిర్ణయించారు. ఈ మేరకు బోనాల జాతర ఏర్పాట్లపై ఆదివారం చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వైస్ చైర్మన్ పలుగుల మాధవ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బండారు దాసుగౌడ్ పాల్గొన్నారు. ఈ నెల 23న ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో బోనాల జాతర నిర్వహించాలని సమావేశంలో పాల్గొన్న పెద్దలు నిర్ణయించారు. కౌన్సిలర్లు బండారు ఆంజనేయులు, కడుపోల్ల మల్లేష్, బత్తుల నరేష్, కోఆప్షన్ సభ్యుడు షౌకత్ మియా తదితరులు పాల్గొన్నారు.

కీసర సీఐకి సన్మానం



కీసర సీఐని సత్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కీసర: కీసర పోలీస్ స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటయ్యను బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆదివారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మిట్టపల్లి రాజు గౌడ్, రమేష్ యాదవ్, పుట్ట శ్రీను. సదాశివచారి, రమేష్ గౌడ్, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



కీసరలో అంబేడ్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పణ కార్యక్రమంలో పాల్గొన్న కందాడి శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు

కీసర: అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్‌ఎస్‌నేత, రాంపల్లిదాయర గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు కందాడి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం కీసరలో అంబేడ్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారంటే అంబేడ్కర్ రాసిన రాజ్యాంగమే కారణమన్నారు. అహ్మద్‌గూడ ఆర్‌జీకే కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం 100 చిన్నారులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సుజాత శ్రీనివాస్, కీసర మండల అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు మొర్గు రవీందర్, నేతలుశ్రీనివాస్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



అభినందనలు

కీసర: దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని వీఆర్‌ఆర్ ఎన్‌క్లేవ్‌ను అభివృద్ధి చేసినందుకు చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్‌ను కాలనీ అసోసియేషన్ కమిటీ ఆదివారం ఘనంగా సన్మానించింది. దశాబ్ది కాలంగా అభివృద్ధికి నోచుకోని కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధిలైట్లు, సీసీటీవీలు తదితర వసతులను కల్పించినందుకు కాలనీవాసులు చైర్‌పర్సన్‌ను ప్రశంసించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కుమారస్వామి, జనరల్ సెక్రటరీ సంతోష్, కోశాధికారి అనిల్ పంచాల్, జాయింట్ సెక్రటరీ రత్నేష్, బీఆర్ ఎస్ నాయకులు వినోద్‌రెడ్డి, మధు, శ్రీనివాస్, శ్రీహరి, నాగేందర్, సత్యనారాయణ, లక్ష్మి, ఆదిత్య, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



చైర్ పర్సన్ వసుపతి ప్రణీతను సన్మానిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

సంఘటితంగా అభివృద్ధికి పాటుపడాలి

కుషాయిగూడ: కాలనీవాసులు ఐక్యంగా ఉంటూ కాలనీని అభివృద్ధి చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం చర్లపల్లి డివిజన్, చక్రిపురం లక్ష్మీఫైడ్ కాలనీలో నిర్వహించిన కాలనీ వాసుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేస్తున్న లక్ష్మీఫైడ్ కాలనీవాసుల తీరు అభినందనీయమన్నారు. ముఖ్యంగా కాలనీలో సమస్యలపై మహిళలు చూపుతున్న చొరవ ఆదర్శనీయమన్నారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, కాటెపల్లి రవీందర్‌రెడ్డి, గంప కృష్ణ, సారా అనిల్, వినోద్, వెంకటేష్‌గుప్తా, చందర్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కుషాయిగూడ: వర్షకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాప్రా సర్కిల్ అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ డి. రమేష్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పురపాలక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదివారం 10గం 10 నిమిషాల కార్యక్రమాన్ని ఆదివారం మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ, ఇందిరనగర్ ఫేస్-1లో నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధుల వ్యాప్తికి గల కారణాలపై అవగాహన కల్పించారు. నిల్వఉన్న నీటిలో దోమలు ఎలా వ్యాప్తి చెందుతాయో ప్రయోగాత్మకంగా వివరించారు. వర్షకాలంలో ఇంటి ముందు నీటి నిల్వ లేకుండా చూడాలన్నారు. సంపులు, ఓవర్‌హెడ్ ట్యాంకులపై మూతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో పడి ఉండే కొబ్బరిబోండాలు, చిప్పలు, రోళ్లు, కూలర్లలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. వారంలో ఒక రోజు డ్రై డేగా నిర్వహించుకోవాలన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని సీజనల్ వ్యాధుల బారి నుంచి రక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈఎఫ్‌ఏ కనకరాజు, సిబ్బంది రామస్వామి, శ్రీహరి, వినోద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

ఘట్‌కేసర్: అంకుషాపూర్ ఏసీఈ ఇంజినీరింగ్ కళాశాలలో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ, ఏసీఈ ఆన్‌లైన్, ఐఐటీ ముంబై, వర్కరూల్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. జాబ్‌మేళాకు 1500 అభ్యర్థులు హాజరయ్యారు. జీపీ హెర్గాన్, క్యాప్ జెమినీ, హెచ్‌డీఎఎఫ్, బిగ్‌జిగ్ తదితర 55 ప్రముఖ కంపెనీలు అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. పెద్ద ఎత్తున ఉద్యోగాలకు జాబ్ మేళా నిర్వహించడంతో అభ్యర్థులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐఐటీ ముంబై కెమికల్ డీన్ కన్నన్, ప్రొఫెసర్లు రాజేంద్రసింగ్, యాదగిరి, ఏసీఈ కళాశాల చైర్మన్ గోపాలకృష్ణ, సీఈఓ రఘువంశీ, వైస్ చైర్మన్ బాలరాజ్, జాయింట్ సెక్రటరీలు పద్మావతి, దుర్గప్రసాద్, ట్రేనింగ్-ప్లేస్‌మెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న కంపెనీ ప్రతినిధులు



జాబ్‌మేళాకు హాజరైన అభ్యర్థులు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఘట్‌కేసర్: ఎదులాబాద్ గ్రామంలో వెంకటాపూర్ నీలిమా ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా 430 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నీలిమా మాట్లాడుతూ తమ ఆస్పత్రిలో ప్రతి నెల 9న నీలిమా 9 పేరుతో గర్భిణిలకు వైద్యపరీక్షలు, స్కానింగ్ ఉచితంగా నిర్వహిస్తామన్నారు. నార్మల్ డెలివరీ అయితే ఫీజు తీసుకోకుండా ఉచితంగా సేవలు అందిస్తామన్నారు. శిబిరానికి హాజరై కార్డు తీసుకున్న వారికి వైద్య సేవల్లో 50 శాతం రాయితీ అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఫిజిషియన్ శ్రీకాంత్, ఎముకల వైద్య నిపుణులు సురేందర్, హరీశ్, సిబ్బంది భరత్‌రెడ్డి పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

దాతల సహకారంతో గ్రామాల అభివృద్ధి



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న హరివర్ధన్‌రెడ్డి

ఘట్‌కేసర్: దాతలు సహకరిస్తే గ్రామాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఘణపురం గ్రామ పంచాయతీ పరిధిలోని లింగాపురంలో సీసీ రోడ్డు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామ సర్పంచ్ బద్ధం గోపాల్‌రెడ్డి తండ్రి యాదిరెడ్డి అందజేసిన రూ. 4 లక్షల విరాళంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. దాతల సహకారంతో గ్రామాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, సర్పంచ్ బద్ధం గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ పరమేష్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు రూప్‌సింగ్ నాయక్, వేముల మమతా మహేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు రాజు గౌడ్, పాలడుకుల పద్మ, బర్ల అనిత, పైళ్ల లతారెడ్డి, నాగులపల్లి శ్రీనివాస్, విజయ్ గౌడ్, గోవర్ధన్, వరికుప్పల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం నిరసన దీక్ష

పోచారం: అన్నోజిగూడలోని ఎన్టీపీసీ చౌరస్తా వద్ద తాగునీటి కోసం కాంగ్రెస్ నాయకులు ఆదివారం నిరసన దీక్ష చేపట్టారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలో పలు కాలనీలకు చెందిన ప్రజలకు తాగునీరు అందక గొంతు ఎండుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని దీక్షలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. దీక్షకు మద్దతు తెలిపిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో కట్టిన వాటర్ ట్యాంకులకు బీఆర్‌ఎస్ పార్టీ రంగులు వేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త సుశాంత్ గౌడ్, బీ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, పోచారం మున్సిపల్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు కర్రె రాజేష్, మాధవి రాజు, కొంతం శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

మేడ్చల్‌రూరల్: మరమ్మతులు చేసేందుకు కరెంటు స్తంభం ఎక్కిన యువకుడు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కిష్టాపూర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా జమ్మికుంటకు చెందిన అంజి(21) కొంత కాలంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి కిష్టాపూర్‌లో ఉంటూ విద్యుత్ శాఖలో బిల్‌కలెక్టర్ విధులు నిర్వహిస్తున్న రాహుల్ వద్ద కరెంటు పని నేర్చుకుంటున్నాడు. కిష్టాపూర్, శుభ్ వేదిక్ గార్డెన్ సమీపంలోని మామిడి తోటలో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుకు గురి కావడంతో శనివారం రాత్రి తోట నిర్వాహకులు రాహుల్‌కు సమాచారం అందించగా ఉదయం వచ్చి మరమ్మతు చేస్తానని చెప్పాడు. ఈ నేపథ్యంలో అతను అంజితో పాటు ప్రశాంత్‌ను మరమ్మతు పనుల నిమిత్తం తోట వద్దకు పంపాడు. పనుల్లో భాగంగా ఎల్‌సీ ఇవ్వాలని సబ్‌స్టేషన్ ఆపరేటర్ ప్రతాప్‌కు సమాచారం అందించడంతో అతను అధికారికంగా ఎల్‌సీ ఇవ్వడంతో పోల్ పైకి ఎక్కిన అంజి మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ సరఫరా కావడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మేడ్చల్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.



అంజి మృతదేహం

తైక్వాండో క్రీడాకారులకు బెల్టుల ప్రదానం

కీసర: చిదం తైక్వాండో ఆధ్వర్యంలో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ ఫౌండర్ డైరెక్టర్ నందకిషోర్ వద్ద శిక్షణ పొందిన విద్యార్థులకు ఆదివారం సాయి గార్డెన్స్‌లో నాగారం మున్సిపల్ కౌన్సిలర్ గూడూరి అంజన్న గౌడ్ బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నతనం నుంచి కరాటే, తైక్వాండో తదితర యుద్ధ కళలను అభ్యసించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి తన వంతు సహకారం అందజేస్తానన్నారు. కార్యక్రమంలో తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్, మాస్టర్లు ధనుంజయ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

